## దివ్యాంగుల పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు అదనంగా ఉండాలి : కలెక్టర్

మహబూబాబాద్, నవంబర్ 25 : దివ్యాంగుల పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు అదనంగా ఉండాలని కలెక్టర్ కే శశాంక అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీవోసీలోని కలెక్టర్ కార్యాలయంలో నవంబర్ 30న నిర్వహించే పోలింగ్ సందర్భంగా అధికారులు, సిబ్బంది చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఎంపీడీవోలతో కలెక్టర్ శశాంక సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు మోడల్ పోలింగ్‌స్టేషన్లు, మరో ఐదు మహిళా పోలింగ్ కేంద్రాలతో పాటు దివ్యాంగులకు కూడా ఓ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మోడల్ పోలింగ్ కేంద్రాలు ఆకర్షణీయంగా ఉండాలన్నారు. సాధారణ పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులకు ర్యాంపు, వీల్‌చైర్ ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ అధికారులు తమ పోలింగ్ సామగ్రితో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి లంచ్ అయిన తర్వాతనే బయలుదేరుతారని, పోలింగ్ కేంద్రాలకు చేరుకునే అధికారులకు టీ పాటు డిన్నర్ ఇవ్వాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల మార్కు పంచాయతీ సెక్రటరీతో కలిసి ఏర్పాటు చేయాలన్నారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు. జిల్లాలో డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాల్లో 345 లోకేషన్లలో 539 పోలింగ్ కేంద్రాలున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జడ్పీ సీఈవో.రమాదేవి, వెబ్ కెమెరాల నోడల్ అధికారి సురేశ్, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

**ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత**

ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యతని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కే శశాంక తెలిపారు. శనివారం పత్తిపాక రోడ్డులోని ఐఎంఏ హాల్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత ఎన్నికల కమిషన్ ఆదేశాలతో నిర్వహించిన స్వీప్ కార్యక్రమంలో కలెక్టర్ శశాంక ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన గొప్ప వరమన్నారు. ఓటరు చైతన్యం చెందకపోతే ప్రజలు తగిన సమయంలో ఓటు హక్కు వినియోగించుకోకపోతే ప్రజలు తమ ఓట్లకు స్వచ్ఛతను కోల్పోయి తాత్కాలిక తాయిలాలకు, ప్రలోభాలకు గురవుతారన్నారు. తద్వారా సభ్య సమాజం తలదించుకునే పరిస్థితి దాపురిస్తుందని చెప్పారు. ఇప్పటికైనా అక్షరాస్యులు ఆలోచించాలని తెలిపారు. అత్యధిక ఓటింగ్‌కు ముందడుగు వేయాలని వివరించారు. అనంతరం కొవ్వొత్తులతో వైద్య సిబ్బంది ర్యాలీగా ప్రధాన రహదారికి చేకురుని జంక్షన్‌లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు నెహ్రూనాయక్, జిల్లా వైద్యశాఖ అధికారి అంబరీష, డీసీహెచ్‌ఎస్ వెంకటరాములు, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం : నూకల నరేశ్ రెడ్డి

మరిపెడ, నవంబర్ 25 : తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేశ్ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ గెలుపు కోసం ఇంటింటా విస్తృతమైన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాకముందు రాష్ట్రం నెలకొన్న దుస్థితి స్వరాష్ట్ర సాధన అనంతరం జరిగిన ప్రగతిని ప్రతి ఒక్కరూ పరిశీలన చేయాలన్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంట్ సరఫరా, రెండు పంటలకు సంమృద్ధిగా సాగు నీళ్లు, పంట పెట్టుబడులు అందజేయడంతో పాటు గ్రామాల్లో కులవృత్తిదారులకు ఉపాధి కల్పించడం, గిరిజన తండా మొదలు పల్లె, పట్టణం కేసీఆర్ పాలనలో ప్రగతి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. విజన్ కలిగిన ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే కులమాతాలకు అతీతంగా అభివృద్ధి సాధ్యమన్నారు. విపక్షపార్టీలు ప్రచార ఆర్భాటం చేస్తున్నట్లు తెలిపారు. సుస్థిరమైన పాలన అందజేయ కలిగిన సమర్థత కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు.

**మైనార్టీల సంక్షేమం కేసీఆర్‌తోనే సాధ్యం..**

రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం సీఎం కేసీఆర్ ప్రభుత్వంతోనే సాధ్యమని బీఆర్‌ఎస్ మైనార్టీ సెల్ జాతీయ నాయకురాలు షేక్ సాహెదబేగం అన్నారు. ముస్లిం మైనార్టీల జీవితాల్లో సీఎం కేసీఆర్ వెలుగులు నింపినట్లు తెలిపారు. మతోన్మాదం కొనసాగించే బీజేపీకి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు ముస్లింల మద్దతు అందజేసి, భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యాద్ లతీఫ్, కేలోత్ వస్రం, మక్సూద్, ఖైరుణ్ హుస్సేన్, అఫ్రోజ్, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

**డోర్నకల్ సమగ్రాభివృద్ధి రెడ్యానాయక్‌కే సాధ్యం**

డోర్నకల్ సమగ్రాభివృద్ధి ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోనే సాధ్యమని రైతుబంధు జిల్లా సమితి సభ్యుడు పానుగోత్ వెంకన్న అన్నారు. మున్సిపల్ కేంద్రంలో రెడ్యానాయక్ గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజారంజాకమైన మ్యానిఫెస్టో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపనుందన్నారు. ఇంటింటికీ సన్నబియ్యం, రూ.400లకు వంటగ్యాస్, రూ.3 వేల జీవన భృతి తదితర సంక్షేమ పథకాలు ఆదర్శనీయమైనట్లు తెలిపారు.



ప్రచారం చేస్తున్న నూకల నరేశ్ రెడ్డి

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- శంకర్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి
- గ్యారెంటీ లేని పార్టీ కాంగ్రెస్
- మండలం ఇచ్చిన రుణం తీర్చుకోవాలి
- మంత్రి సత్యవతి రాథోడ్



ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతిరాథోడ్

ఇనుగుర్తి, నవంబర్25: మహబూబాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ చేసిన అభివృద్ధిని చూసి ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి సత్యవతిరాతోడ్ అభ్యర్థించారు. శనివారం మండలకేంద్రంలో ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానుకోటను అన్ని విధాలా అభివృద్ధి చేసిన శంకర్‌నాయక్‌ను మరో సారి ఆశీర్వదించి మూడో సారి ఎమ్మెల్యేను చేయాలని కోరారు. ఎన్నికలు వచ్చియంటే ఊర్లలోకి వచ్చే కాంగ్రెస్ పార్టీకి గ్యారెంటీ లేదని వారిని నమ్మి ఓటు వేస్తే మోసపోతారన్నారు. సీఎం కేసీఆర్ పేదప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకం అందని గడపలేదన్నారు. అన్నం పెట్టిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం మరో సారి అధికారంలోకి రావాలంటే శంకర్ నాయక్‌ను గెలిపించాలని కోరారు. మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతు సోదరులకు ఎకరాకి రైతుబంధు 16 వేలు, రూ.400కే వంటగ్యాస్, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం,అర్హులైన మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా రూ.3వేలు, ఆసరా పెన్షన్లు రూ.5,016 కు, దివ్యాంగుల పెన్షను రూ.6,016కు పెంచుతారని ఇలా అనేక సంక్షేమ పథకాలు అందించబోతున్నామని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. అనంతరం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు వద్దిరాజు కిషన్ మాట్లాడుతూ ఇనుగుర్తి మండలం ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ను గెలిపించాల్సిన భాద్యత మన అందరిపై ఉందన్నారు. ఇనుగుర్తి మండల ప్రజలు కారుగుర్తుకు ఓటు వేసి శంకర్‌నాయక్‌ను భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ, ఎంపీపీ వోలం చంద్రమోహన్, పీఏసీఎస్ చైర్మన్ దికొండ వెంకన్న, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ జాటోత్ హరీశ్ నాయక్, తొర్రూరు ఏఎంసీ వైస్‌చైర్మన్ కసిరబోయిన విజయ్‌యాదవ్, సర్పంచ్‌లు దార్ల రామ్మూర్తి, మామిడి శోభన్, నీలం యాకయ్య, గాయపు జయపాల్‌రెడ్డి, జాటోత్ అరుణహరిచంద్, బానోత్ రామన్ననాయక్, ఎంపీటీసీలుటీ పింగిలి రజితాశ్రీనివాస్, మాలోత్ మంజులామంగ్యనాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి దార్ల భాస్కర్ పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి

**బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ కవిత**



ఎల్లంపేటలో మాట్లాడుతున్న ఎంపీ మాలోత్ కవిత

మరిపెడ, నవంబర్ 25 : చెరువులపై ఆధారపడి జీవనం కొనసాగించే మత్స్యకారుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత అన్నారు. శనివారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో డోర్నకల్ నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో చెరువులు నిరాధరణకు గురై కనీసం పూడికతీతకు నోచుకోలేదన్నారు. చెరువులపై ఆధారపడి జీవనం కొనసాగించే మత్స్యకారులకు గ్రామాల్లో ఉపాధి లేక పట్టణాలకు వలస వెళ్లి దుర్భర దుస్థితులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. 14 ఏళ్ల పాటు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం సీఎం కేసీఆర్ పోరాటం కొనసాగించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించినట్లు తెలిపారు. రాష్ట్రం ఆవిర్భవించగానే చెరువుల మిషన్ కాకతీయ ద్వారా చెరువులు పూడికతీతకు చేపట్టి చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం పెంచారన్నారు. మత్స్యకారుల అభ్యున్నతికి ఉచితంగా చేప పిల్లలను, రాయితీపై మార్కెటింగ్ వాహనాలను అందజేసి, వారికి స్వయం ఉపాధి కల్పించారన్నారు. గ్రామాల్లో నీలివిప్లవం ఏర్పడి ముదిరాజ్ కుటుంబాల్లో వెలుగులు నిండి నేడు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. మూడోమారు సీఎంగా కేసీఆర్ పాలన రానుందన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థులకు అండగా ఉండి భారీ మేజార్టీతో గెలిపించాలన్నారు.

**తెలంగాణ ఉద్యమంలో ముదిరాజ్‌ల పాత్ర కీలకం : ఎమ్మెల్యే రెడ్యానాయక్**

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ముదిరాజ్‌లు పాత్ర ఉందని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మత్స్యకారుల చేసిన పోరాట స్ఫూర్తిని గుర్తించిన సీఎం కేసీఆర్ రాష్ట్ర సాధన ఏర్పాటైన అనంతరం వారికి రాజకీయాల్లోనూ వారికి సముచితమైన స్థానం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువనేత, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర, చిల్ల సహదేవ్, బయ్యా ఉపేందర్, బయ్యా చినభిక్షం, పిట్టల ధనుంజయ, కొత్తురి రమేశ్, నీలం దుర్గేశ్, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్ శాతం పెంచేందుకు స్వీప్ కార్యక్రమం కొత్త ఒరవడి

**జిల్లా జడ్జి చంద్రశేఖర ప్రసాద్**

మహబూబాబాద్, నవంబర్ 25 : ఓటింగ్ శాతం పెంచేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ కొత్త ఒరవడికి తెరతీసిందని, దీంతో ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న అధిక ప్రాధాన్యతను తెలుపుతుందని జిల్లా జడ్జి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కే శశాంక సమక్షంలో బార్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఓటు హక్కు నమోదు పెంచడానికి స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఓటింగ్ శాతం పెంచేందుకు కలెక్టర్ శశాంక చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటస్వామి, న్యాయవాదులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చంద్రశేఖర ప్రసాద్

## సీఎం కేసీఆర్ పాలనలో హరితమయంగా పల్లెలు

**బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్**



మాట్లాడుతున్న డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

మరిపెడ, నవంబర్ 25 : సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో పల్లెలు హరితమయంగా మారి ఆహ్లాదకరంగా మారినట్లు డోర్నకల్, బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. శనివారం మండలంలోని తాళ్ల ఊకల్, పాంబండ తండా, చింతల గడ్డ తండా, వెంకపాడు, చెన్నుతండా, రాంపూరం, చిల్లంచర్ల, మల్లమ్మకుంట, పర్కాజల్, రేఖ్యాతండాలు, నీలికుర్తి, లక్ష్మతండా, ఎల్లంపేట, సోమ్లా, బోట్యాతండాల్లో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు ప్రజలు బ్రహ్మారథం పట్టారు. ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలం రాజకీయ ఎలుబడిలో ఉన్న కాంగ్రెస్, బీజేపీ పాలకులు చేయలేని ప్రగతిని సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల కాలంలోనే చేసి చూపించినట్లు పేర్కొన్నారు. అర్హులైన వారికి గృహలక్ష్మి పథకం మంజూరు చేసి పక్కా గృహాల నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డోర్నకల్ నియోజకవర్గంలో మెరుగైన రహదారుల సౌకర్యం కోసం సీఎం కేసీఆర్‌ను ఒప్పించి రూ. 1500 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గంలో నలభై ఏండ్లుగా ప్రజల మధ్య ఉంటూ నిస్వార్థంగ పని చేశానన్నారు. వలసవాదులకు అవకాశం కల్పిస్తే గందరగోళం ఏర్పడుతుందన్నారు. తాళ్ల ఊకల్ పరివాహక గ్రామాల ప్రజల కోరిక మేరకు గిరిపురం మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు సీఎం కేసీఆర్‌కు నివేదిస్తామన్నారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సత్యానారాయణ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ యాదగిరిరెడ్డి, కే శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ అరుణారాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదారవీంద్రనాయక్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ తాళ్లపల్లి రఘు, గండి పరమేశ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గండి మహేశ్, మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, రాంలాల్, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, గుడిపూడి శ్రీధర, రూప్‌లాల్, బీ శ్రీనివాస్, అజ్మీరారెడ్డి, పీ ధనుంజయ, కే వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మైనార్టీ నాయకులు అయూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT : KARIMNAGAR**

ARB No. 81 of 2021

**Between:-**

**M/s. Margadarsi Chit Fund Private Limited.,** Ramagundam. ...Disputant

AND

**CH. RANADHEER REDDY & Others** ...Opponents

NOTICE

To,

**O-5 N. RAJAVARDHAN REDDY,** S/o. ANJI REDDY, H.No. 5-1-100, Near Kargil, Maripeda, Mahabubabad Dist.,

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **11-12-2023** for your appearance. On that day you have to appear in person at 10-30 am before The Deputy Registrar referred above. Otherwise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR KARIMNAGAR.**